## తమ మద్దతు మంత్రి కేటీఆర్‌కే

• ఏకగ్రీవ తీర్మానం చేసిన మోర్రాపూర్ గ్రామస్తులు



మోర్రాపూర్‌లో బంజారా సేవాలాల్ మహారాజు ఆలయంలో గిరిజనులతో కలిసి పూజలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ముస్తాబాద్, నవంబర్ 15: గ్రామంలోని మొత్తం 60 కుటుంబాలు మంత్రి కేటీఆర్‌కు మద్దతు ప్రకటించాయి. వంద శాతం పోలింగ్ జరిగేలా చూస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశాయి. మండలంలోని మోర్రాపూర్‌లో గిరిజనుల ఆరాధ్య దైవమైన బంజారా సేవాలాల్ మహారాజు ఆలయంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, కేటీఆర్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మ్యానిఫెస్టో గురించి గిరిజనులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ ఇన్‌చార్జి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్‌రావు, సెస్ మాజీ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు, మాజీ జడ్పీటీసీ మెరుగు యాదగిరిగౌడ్, జడ్పీటీసీ గుండం నరసయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచ్ దేవేందర్‌నాయక్, ఉప సర్పంచ్ జెల్ల దేవేందర్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు కపూర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య సంజీవ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

• ఎన్నికల సాధారణ పరిశీలకుడు జగదీశ్‌సోన్‌కర్

కలెక్టరేట్, నవంబర్ 15: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు డా.జగదీశ్ సోన్‌కర్, ఎన్నికల పోలీసు పరిశీలకురాలు వినీతసాహు అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, పార్టీలు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి రోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటలలోగా ప్రచారం చేసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, రిటర్నింగ్ అధికారులు ఆనంద్‌కుమార్, మధుసూదన్ పాల్గొన్నారు.

## ఓటేసేందుకు ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డులు

• 12 గుర్తింపు కార్డులు సూచించిన కలెక్టర్

కలెక్టరేట్, నవంబర్ 15: ఓటరు జాబితాలో పేరు ఉండి, ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే, 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని కలెక్టర్ అనురాగ్ జయంతి ఓటర్లకు సూచించారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆధార్, ఉపాధి హామీ జాబ్‌కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్‌బుక్, కేంద్ర కార్మిక శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(ఆర్‌జీఐ), నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పిఆ) కింద జారీ చేసిన స్మార్ట్‌కార్డు, భారతీయ పాస్‌పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు(యూడీఐడీ) కలిగి ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఈ 12 కార్డుల్లో ఏ గుర్తింపు కార్డు ఉన్నా ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ఓటు వేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో రెండు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎవరైతే పోస్టల్ బ్యాలెట్ ఫారం–12 ద్వారా దరఖాస్తు చేసుకున్నారో వారు ఓట్లు వేయడానికి ఈ కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. పోలింగ్ డ్యూటీ చేసే వారి కోసం ఈనెల 22,23,24 తేదీలో శిక్షణ నిర్వహిస్తామన్నారు. పోలింగ్ అనంతరం ఈవీఎంల భద్రత కోసం నాలుగు స్ట్రాంగ్ రూమ్‌లను కేటాయించామన్నారు. సీ-విజిల్ యాప్‌ను మీడియాతో సహ ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ఏవైనా ఫిర్యాదుల వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్‌జీఆర్‌ఎస్‌లో 36 ఫిర్యాదులు వచ్చాయని, 1950లో 1614 ఫిర్యాదులు వచ్చాయని వాటిని విచారించామన్నారు. ఎస్పీ అఖిల్‌మహాజన్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటి వరకు ఎటువంటి ఫిర్యాదులు లేవన్నారు. సీ-విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. బీఎస్ఎఫ్ నుంచి రెండు కంపెనీలు వచ్చాయని, 21వ తేదీ వరకు ఇంకా నాలుగు కంపెనీలు వస్తాయని మొత్తం 600 మందితో భద్రతను కట్టుదిట్టం చేస్తామని తెలిపారు.



గంభీరావుపేట: మల్లారెడ్డిపేటలో కేటీఆర్‌కు మద్దతుగా నినదిస్తున్న కొండూరి రవీందర్‌రావు, గ్రామస్తులు



ఎల్లారెడ్డిపేట: దుమాలలో ప్రచారం చేస్తున్న నాయకులు

# అబద్ధాలు నమ్మకండి.. అభివృద్ధిని చూడండి

• బీఆర్‌ఎస్ హయాంలోనే గ్రామాల సమగ్రాభివృద్ధి
• మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
• నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, నవంబర్ 15: సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన సమగ్ర అభివృద్ధి చూడాలని, అధికారం కొరకు ప్రతిపక్ష పార్టీల నేతలు పలుకుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని మల్లారెడ్డిపేటలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కొండూరి పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఒక్క అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు చెబుతున్న మాటలను నమ్మవద్దన్నారు. బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో ఆశీర్వదిద్దామని అభ్యర్థించారు. ప్రచారంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కమటం రాజేందర్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, సుతారి బాలవ్వ, శెట్టి రవి, హన్మాండ్లు, బాలచందర్, చెవుల మల్లేశం, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

### గ్రామాల్లో బీఆర్‌ఎస్ ముమ్మర ప్రచారం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 15: పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం ముమ్మురం చేశారు. బుధవారం ఇంటింటా ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై అవగాహన కల్పించారు. దుమాలలో బీఆర్‌ఎస్ నాయకుడు గుల్లపల్లి నర్సింహారెడ్డి, సింగారంలో వీ. దేవరాజు, జీ. మల్లేశం, దేవరాజు, గొల్లపల్లిలో ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, జబ్బార్, కొండ రమేశ్‌గౌడ్, పాశం దేవరెడ్డి, ఎల్లారెడ్డిపేటలో మేగి నర్సయ్య, అఫ్జల్, గోసికె దాసు, మెండె శ్రీనివాస్, బొప్పాపూర్‌లో ఇల్లెందుల గీతాంజలి, దేవరెడ్డి, అశ్వాక్, ఇర్ఫాన్, నిమ్మల కిషన్ ప్రచారం చేశారు.




సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండలం పద్మనగర్‌లో మ్యానిఫెస్టో చూపిస్తూ ప్రచారం చేస్తున్న దుబ్బాక రమేశ్

సిరిసిల్ల రూరల్, నవంబర్ 15: మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని డైనమిక్ ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక రమేశ్ కోరారు. ఈమేరకు బుధవారం తంగళ్లపల్లి మండలం పద్మనగర్‌లో మంత్రి కేటీఆర్ కోసం ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారంలో ఎంపీటీసీ బైరినేని రాము, దుబ్బాక శ్రీనివాస్, యూత్ నాయకులు ఉన్నారు.

వీర్నపల్లి, నవంబర్15: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. గర్జనపల్లిలో కేటీఆర్‌కు మద్దతుగా మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ సర్పంచ్‌లు మాలోత్ జవహర్, గౌరె కరుణ, వైస్ ఎంపీపీ ఈసంపల్లి హేమ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కో–ఆప్షన్ చాంద్‌పాషా, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, యువజన విభాగం మండలాధ్యక్షుడు దేవరాజు, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు కళ, ఏఎంసీ డైరెక్టర్ రమేశ్, నేతలు శ్రీరాంనాయక్, రంజిత్, ఆనందం, చంద్రం, రామస్వామి, చిరంజీవి, సంతోష్ పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట: బొప్పాపూర్‌లో మ్యానిఫెస్టో చూపుతూ ఓటు అడుగుతున్న బీఆర్‌ఎస్ నాయకురాళ్లు



వీర్నపల్లి: బావుసింగ్‌నాయక్‌తండాలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ యూత్ నాయకులు

# సభ్యులకు అండగా సహకార సంఘాలు

• నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
• 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు

గంభీరావుపేట, నవంబర్ 15: సహకార సంఘాలు రైతులకు, సంఘం సభ్యులకు అండగా నిలుస్తున్నాయని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో బుధవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కొండూరి రవీందర్‌రావు మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేపట్టిన కొత్త సంస్కరణలతో ఈ ప్రాంత రైతులకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సహకార సంఘాలు పని చేస్తున్న తీరు, అందిస్తున్న సేవలను దేశ వ్యాప్తంగా ప్రశంసిస్తున్నారన్నారు. నాడు అభ్యున్నతితో ఏర్పాటు చేసుకున్న సహకార సంస్థ నేడు అభివృద్ధి బాటలో పయనించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు, వైస్ చైర్మన్ ఎర్ర రామాంజగౌడ్, సీఈవో సందుపట్ల రాజిరెడ్డి, డైరెక్టర్లు మల్యాల రాజవీర్, భీమ్లా నాయక్, రాజిరెడ్డి, రాగుల అంజిరెడ్డి, మురళి తదితరులు ఉన్నారు.




మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు